
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20 రాజన్న సిరిసిల్ల
బుధవారం | 2-8-2017

ఆశల వరద వచ్చేనా..?

● ఎగువ మానేరు ప్రాజెక్టు వైపు రైతన్నల చూపు ● భారీ వర్షాలు లేక ప్రాజెక్టులోకి రాని నీరు


నీళ్లు లేని ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో సేద తీరుతున్న రైతు

10,11

30 నేరెళ్ల ఘటనకు రోజులు



● ప్రతిపక్షాల అస్త్రంగా బాధితుల బాధలు
● ఎదురుదాడిలో అధికారపక్షం
● లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ నుంచి వామపక్ష పార్టీల వరకు...
● హైకోర్టు, జాతీయ ఎస్సీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ విచారణలు
● జిల్లాలో మొదలైన మాటల యుద్ధం

నేరెళ్ల ఘటన జరిగి నేటికి సరిగ్గా 30 రోజులు.. బాధితుల ఆర్తనాదాలు.. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలను కదిలించాయి. ఎనిమిది మందిపై పోలీసుల అకృత్యాలతో నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. హైకోర్టు, జాతీయ ఎస్సీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ విచారణలు కొనసాగాయి. రాష్ట్రంలోని ప్రముఖ నేతలతోపాటు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ వరకు ఎంతో మంది నేరెళ్ల బాధితులను పరామర్శించి సాయాన్ని అందించారు. వారికి అండగా నిలిచారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోవడం విమర్శలకు తావిచ్చింది. 30 రోజుల తర్వాత నేరెళ్ల బాధితులకు కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 30 రోజుల నేరెళ్ల ఘటనపై స్పెషల్ ఫోకస్

-ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9


నేరెళ్ల ఘటనలో అరెస్ట్ అయిన గ్రామస్థులు

నేరెళ్ల బాధితులకు బెయిల్ మంజూరు

● 30 రోజుల పాటు వేములవాడలోనే ఉండాలని షరతు

ఆత్మలకు పింఛన్లు



● చనిపోయిన వారి ఖాతాల్లోకి నెలకు రూ.90 వేలు డబ్బులు
● ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న వైనం
● డీఆర్‌డీఏ పరిశీలనలో వెలుగులోకి..

వివరాలు 3లో

గ్రామగ్రామాన బీజేపీని పటిష్ఠం చేద్దాం..

● ముస్తాబాద్‌లో జిల్లా స్థాయి సమావేశం

- ముస్తాబాద్

3లో

ప్రజలకు భరోసాగా ఉండాల్సిన వారు భయపెడుతున్నారు..

● కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి

- సిరిసిల్ల టౌన్

3లో

బద్దిపోచమ్మ ఆలయంలో

భక్తుల రద్దీ


నెత్తిన బోనంతో భక్తురాలు

జీఎస్‌టీలోకి ఆర్జిత సేవలు

- వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

-వేములవాడ

20, 5లో

గ్యాస్ బండ భారమే..



● సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం నిర్ణయం
● సిలెండర్‌పై ప్రతినెలా రూ.4 పెంపు
● ప్రతినెలా జిల్లా లబ్దిదారులకు రూ.56.71 లక్షల సబ్సిడీ నష్టం
● ఏడాదికి దాదాపు రూ.6.80 కోట్ల భారం

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేయాలని నిర్ణయించింది. నగదు బదిలీతో ఖాతాల్లో గ్యాస్ సిలెండర్ల డబ్బులు ఎప్పుడు జమ అవుతున్నాయో తెలియక ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు సబ్సిడీని ఎత్తివేయడంతో మరింత కంగారు మొదలైంది. అంతేకాదు.. ఇక నుంచి సిలెండర్‌పై ప్రతినెలా రూ.4 పెంచాలని కేంద్రం చమురు సంస్థలను కూడా ఆదేశించింది. సబ్సిడీ ఎత్తివేయడంతో జిల్లాలోని లక్ష 18 వేల 740 గ్యాస్ కనెక్షన్లు కలిగిన లబ్ధిదారులపై ఏడాదికి 6.80 కోట్ల భారం పడనుంది. ప్రస్తుతం సిలెండర్ ధర రూ 625.50 ధర ఉండగా రూ.130 సబ్సిడీ వస్తోంది. ఇకపై ఆ సబ్సిడీ వినియోగదారులకు రాదన్నమాట..

- ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9

స్వల్పంగా మారనున్న

ఖేలో ఇండియా పథకం

- షెడ్యూల్ ప్రకటించని కేంద్ర ప్రభుత్వం
- రెండు నెలల్లో క్రీడా పాఠశాల పూర్తి
- ఆంధ్రజ్యోతితో డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: కేంద్ర ప్రభు త్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలే సత్ సంకల్పంతో ప్రారంభించిన ఖేల్ ఇండియా క్రీడల్లో స్వల్ప మార్పులు జరుగనున్నాయని డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్ అన్నారు. ఈ క్రీడలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించ లేదు. నూతన క్రీడా పాఠశాల భవనం రెండు నెల ల్లో పూర్తి కానుందంటూ ఆయన ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: ఖేల్ ఇండియా క్రీడల షెడ్యూల్ వచ్చిందా?

అశోక్‌కుమార్: ఖేల్ ఇండియా క్రీడలు ఈ సంవత్సరం ఇంత వరకు రాలేదు. ఈ క్రీడలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. కేంద్ర ప్రభుత్వమే షెడ్యూల్‌ను ప్రకటించాలి. ఈ నెల చివరి వారంలో క్రీడా షెడ్యూల్‌ను ప్రకటించవచ్చు. ఈ స్కీంలో ఈ సంవత్సరం కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: క్రీడా పాఠశాల నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుంది?

అశోక్‌కుమార్: ప్రాంతీయ క్రీడా పాఠశాల నూతన భవనం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇండోర్ హల్, స్విమ్మింగ్ పూల్ పూర్తయ్యాయి. అకాడమిక్ భవనం పనులు ప్రారంభం అయ్యాయి. రెజ్లింగ్, బాక్సింగ్, హాస్టల్ పనులు జరుగుతున్నాయి. అంతర్గత రహదారులు పూర్తయ్యాయి. మొత్తం మీద వచ్చే రెండు నెలల్లో క్రీడా పాఠశాలను అప్పగిస్తామని ఇంజనీర్లు తెలుపుతున్నారు.

ఆంధ్రజ్యోతి: అంబేద్కర్ స్టేడియంలోని యోగా, రెజ్లింగ్ హల్ పనులు ఆగిపోయాయి కదా?

అశోక్‌కుమార్: స్టేడియంలోని రెజ్లింగ్, యోగా హాల్‌నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. పాత కాంట్రాక్టర్‌ను తొలగించి నూతన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. 10 రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. వీలైనంత త్వరగా పనులు ముగించి హల్‌ను క్రీడా శాఖ అప్పగించాలని తెలిపారు. హాల్ పూర్తయితే యోగా, రెజ్లింగ్, జూడో తదితర క్రీడల్లో శిక్షణనందించవచ్చు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మిని స్టేడియాల పరిస్థితి ఏమిటి?

అశోక్‌కుమార్: గతంలో ఉమ్మడి జిల్లాలో నిర్మించ తలపెట్టిన అన్ని మిని స్టేడియాలు దాదాపు పూర్తయ్యాయి. కరీంనగర్ జిల్లాలో కొత్తగా చొప్పదడిలో మానకొండూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీల్లో కొత్తగా మిని స్టేడియాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. సాట్స్ ఎండీ నుంచి అనుమతి రాగానే ఈ స్టేడియాల నిర్మాణం ప్రారంభిస్తాం. ప్రత్యేకించి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో అభివృద్ధి పనులను చేపడుతున్నాం. క్రీడా పాఠశాల విద్యార్థులు ఉంటున్న అకామిడేషన్‌ను కూడా అభివృద్ధి చేయనున్నాం.



పరిగెడితే... పతకాలే...

కరీంనగర్ స్పోర్ట్స్: అథ్లెటిక్స్‌లో ఈ విద్యార్థుల ప్రతిభకు తిరుగులేదు. కృషి.. పట్టుదలతో ఎంచు కున్న క్రీడలలో రాణిస్తున్నారు. అథ్లెటిక్స్‌లో సత్తాచాటాలన్న వారి మక్కువను ఏ ఆటంకాలు అడ్డుకోలేదు. ప్రతికూల పరిస్థితులలో, ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని... జిల్లా క్రీడాశాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు శిక్షణలో ప్రత్యేక మెళకువలను సాధించి రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతూ పలువురి ప్రశంసలందుకుంటున్నారు జిల్లా కేంద్రానికి చెందిన ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌పై మక్కువ పెంచుకొని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. వీరిలోని ప్రతిభను గుర్తించిన క్రీడా శాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు వీరికి ప్ర త్యేక శిక్షణను అందిస్తున్నారు. ఫలితంగా ఈ వి ద్యార్థులు వేగం, చురుకుదనం, సమతాస్థితి, కండరబలం, కదలికల సమన్వయంతో కూడుకొన్న నైపుణ్యవంతమైన శక్తి ప్రదర్శనలు చేస్తున్నారు. అథ్లెటిక్స్‌లోని 100 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌రన్స్, హర్డిల్స్, హైజంప్, లాంగ్‌జంప్ లాంటి అంశాలలో ప్రత్యేకతను చాటుతూ మెరికలాంటి క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. క్రీడా పాఠశాలకు చెందిన ఎస్ అయ్యప్ప, వై తమ్ములునాయుడు, ఎల్ నాయుడు, బి సంగీత, ఎన్ మధు, ఈ శ్రీనివాస్, ఎన్ కాత్యాయినిలు ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధిస్తూ పలువురి మన్ననలను, ప్రశంసలను అందుకుంటున్నారు. అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాను...

బి సంగీత, జాతీయ స్థాయి క్రీడాకారిణి

ఇంతవరకు ఐదు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాను.గత సంవత్సరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఒక బంగారు, రెండు క్యాంస్య పతకాలను సాధించా ను. అథ్లెటిక్స్‌లోని వివిధ మెళకువలు, పద్ధతులలో శిక్షణ పొందుతున్నా ను. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం శిక్షణలో పాల్గొంటున్నాను. మున్ముందు మరింత ప్రతి భ చాటేందుకు శిక్షణ పొందుతున్నాను.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను...

ఎస్ అయ్యప్ప, జాతీయ క్రీడాకారుడు

అంబేద్కర్ స్టేడియంలో నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలను, రెండు కాంస్య పతకాలను సాధించాను. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖేలో ఇండియా పోటీలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను.



అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

- ఎన్ మధు, జాతీయ క్రీడాకారిణి

రెండు సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. 5 రాష్ట్ర స్థాయి, రెండు సబ్‌జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించాను. ప్రతి రోజు శిక్షణలో పాల్గొంటున్నాను. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.



జాతీయ క్రీడాకారులను ప్రభుత్వం ఆదరించాలి..

ఈ శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు

సబ్ జూనియర్స్, అండర్ 14 రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశాలల క్రీడల్లో పాల్గొన్నాను. దేశంలోని రాంచీ, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించాను. రాష్ట్ర స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను సాధించి జిల్లా పేరును నిలిపాను. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరించాలి.



అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేస్తా..

వై తమ్ములునాయుడు, జాతీయ క్రీడాకారుడు

5 సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ శిక్షణతో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగాను. దాదాపు నాలుగు జాతీయ స్థాయి, 5 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించాను. అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేసే లక్ష్యంగా ప్రతి రోజూ అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ఉన్నత పాఠశాలలకు నేరుగా క్రీడా నిధులు అందించాలి

- ఎ హన్మంతు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు



ఉద్యోగి వాయిస్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు క్రీడా నిధులను నేరుగా ప్రభుత్వం అందించాలి. ప్రతి సంవత్సరం ఈ నిధులను గ్రంథాలయం, సైన్స్‌లాబ్ నిధులతో కలుపడం వల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రీడలకు సరిపడే అందించడం లేదు. దీంతో నిధులు లేక పాఠశాలల్లో సరైన క్రీడా పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారు. ఫలితంగా విద్యార్థులు క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలి. ఇందుకు అవసరమైన జీఓను ప్రభుత్వం విడుదల చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. గతంలో నిర్వహించినట్లు నెల నెల ప్రమోషన్లను ప్రవేశ పెట్టాలి. జిల్లాలోని వందకు పైగా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్నింటిలో పీఈటీలను వెంటనే నియమించాలి. మైదానాలు లేని అన్ని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలి. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలాచర్యలు తీసుకోవాలి. అప్పుడే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోను మంచి శిక్షణను అందించవచ్చు. పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి.

గ్రామగ్రామాన
పార్టీని పటిష్టం చేద్దాం

● 2019 ఎన్నికల్లో బీజేపీదే అధికారం

●ముస్తాబాద్‌లో జిల్లా స్థాయి సమావేశం

ముస్తాబాద్: భారతీయ జనతాపార్టీని గ్రామ గ్రామాన పటిష్టం చేయడానికి ప్రతి కార్యకర్త కంకణబద్దులు కావాలని మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ 2019లో భారతీయ జనతాపార్టీ తెలంగాణలో అధికారం చేజిక్కించుకుంటుందని ఆ దిశగా కార్యకర్తలు సైతం అంకిత భావంతో పనిచేస్తూ పల్లెపల్లెకు పార్టీని బలోపేతం చేయడానికి మమేకం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకపోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

●కేంద్ర సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందనే అంశం అందరికీ తెలిసే విధంగా ప్రయత్నించాలన్నారు.

● నేరేళ్ల బాధితులకు న్యాయం చేయాలి

ఇటీవల నేరేళ్ల ఘటనలో చోటుచేసుకున్న పలు అంశాలపై క్షేత్రస్థాయిలో జిల్లా నాయకత్వం చర్చించింది. ఇసుక లారీలను తగులబెట్టారన్న నెపంతో అక్రమకేసులు పెట్టిన పోలీసు అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుఉకోవాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇసుక లారీలు మంత్రి కేటీఆర్ బంధువులవి అయినందునే ఇకముందు ఎవరూ కూడా ఇసుక లారీలు అడ్డుకొనే సాహసం చేయకూడదనే ఆలోచనతోనే పోలీసులపైనా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ పార్టీ నాయకత్వం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామక్రిష్ణ, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, మేర్గు హన్మంతుగౌడ్, ఆది శ్రీనివాస్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, రాంగోపాల్, రాగుల రామ్‌నాథ్, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పాపన్న, ఎడవెల్లి వంశీ, సత్యంరెడ్డి, పాల్గొన్నారు.



జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

భరోసాగా ఉండాల్సిన వారు
భయపెడుతున్నారు

●ఎన్ని అవంతరాలు సృష్టించిన బాధితులను పరామర్శించారు ● కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్: దళితుల మీద కాంగ్రెస్ రాజకీయం చేయడంలేదని బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వం, టీఆర్ఎస్ నాయకుల వైఖరి మారాలని అంటున్నామని, ప్రజలకు భరోసాగా ఉండాల్సిన వారు భయపెడుతున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిరిసిల్లలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తలపెట్టిన బహిరంగ సభను అన్ని శక్తులు ఉండి ప్రభుత్వం, అధికార పరంగా అడ్డుకోవడం ప్రజావ్యతిరేక విధానమని దీనిని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినా దాడులకు గురైన బడుగు, బలహీన వర్గాల బాధితులను పరామర్శించామన్నారు. నేరెళ్ల సంఘటనలపై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు చేస్తుందని, ఉనికి కోసమే విమర్శిస్తున్నారని ఎదురు దాడికి దిగుతున్నారని ఉనికి కోసమే అయితే ఎందుకు ఉల్లిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. చట్ట వ్యతిరేక పనులు, స్వలాభం కోసం ప్రకృతి వనరులను అధికారాల దుర్వినియోగాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రజల బాగోగులపై అండగా వస్తున్న కాంగ్రెస్‌ను చూసి వణికిపోతున్నారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డలైన నాయకులైతే ప్రజల బాధను చూసి ఇంకా పల్లకిలను మోయాలనుకుంటే మీ దౌర్భాగ్యమేనని అన్నారు.

ధైర్యముంటే ఇసుక రీచ్‌లను బంద్ చేయండి

ధైర్యం ఉంటే ఇసుక రీచ్‌లను బంద్ చేయించాలని ఇసుక రీచ్‌లతో సంవత్సరానికి రూ 400 కోట్లు ఆదాయం వస్తుందని ప్రకటించారని 25 శాతం ప్రభుత్వానికి 75 శాతం మీ జేబుల్లోనే పడుతుందని ఆరోపించారు. మానేరు తీరాన ఉన్న పట్టణాలు, గ్రామాల ప్రజలు ఒక ఇసుక ట్రాక్టర్‌కు 400లకు గతంలో కొనేవారని ప్రస్తుతం ఇసుక రీచ్‌లతో 1,800 చెల్లిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల పై ప్రేమ ఉంటే నీ అధినాయకుడిని నిల దీయాలని డిమాండ్ చేశారు. బాధితుల పరామర్శకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు జలగం ప్రవీణ్, భైరవేని రాము, గుగ్గిళ్ల ప్రశాంత్, మునిగెల రాజు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నిర్భందంలోనూ మీరాకుమార్ పర్యటన విజయవంతం..

ఎల్లారెడ్డిపేట : పోలీస్ నిర్భందంలోనూ పార్లమెంటు మాజీ స్పీకర్ నేరెళ్ల బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులను నేరెళ్లకు రా కుండా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు కుతంత్రాలకు పాల్పడి, పోలీస్ బలగాలను మో౼హరింపచేసినా బాధితులకు జరిగిన అన్యాయాలపై మీరాకుమారి క్షుణ్ణంగా తెలుసుకుని వారికి బాసటగా నిలిచారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

ఉద్దేశపూర్వకంగానే అనుమతి ఇవ్వలేదు

కాంగ్రెస్ సభకు ఉద్దేశ్యపూర్వకంగానే అనుమతి ఇవ్వలేదని, అయినప్పటికీ కాంగ్రెస్ నేరెళ్ల సంఘటనను తీ వ్రంగా పరిగణించి బాధితుల పక్షాన నిలిచి వారికి జరిగిన అన్యాయాలను తెలుసుకుందన్నారు. బాధ్యులపైనా చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పోరాడుతూ బాధితుల పక్షాన న్యాయం జరిగేంతవరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, బండారి బాల్‌రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, గిరిధర్‌రెడ్డి, హైమద్, గౌస్ పాల్గొన్నారు.

ఆత్మలకు పింఛన్లు

● నెలకు 90 వేలు చనిపోయిన వారి ఖాతాల్లోకి డబ్బులు
● ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న వైనం
● డీఆర్‌డీఏ పరిశీలనలో వెలుగులోకి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: తెలంగాణ ప్రభుత్వం ఎందరో వృద్ధులకు మందులకు, ఇతర ఖర్చులకు ఆసరాగా ఉంటుందని మంజూరు చేసిన పింఛన్లు పక్కదారి పడుతూనే ఉన్నాయి. ఒక వైపు పింఛన్లు ఇవ్వాలంటూ దరఖాస్తులు పట్టుకొని అధికారుల చుట్టూ వృద్ధులు తిరుగుతూ ఉంటే.. మరో వైపు సరైన పరిశీలనలు లేక చనిపోయివారి ఖాతాల్లోకి మాత్రం ఎనిమిది నెలలుగా పింఛన్లు చేరుతూనే ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో పంపిణీ జరుగుతున్న పింఛన్లను డీఆర్‌డీఏ అధికారులు మంగళవారం పరిశీలించగా ఆసక్తి కరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

● చనిపోయిన 87 మంది ఖాతాల్లోకి డబ్బులు

కేవలం ఏడు నెలలకు సంబంధించిన 200ల మంది మరణ ధృవీకరణ పత్రాలు, ఆధార్‌తో చూడగా చనిపోయిన 87 మందికి వారి ఖాతాల్లోకి డబ్బులు వెళ్తున్నట్లు వెల్లడైంది. ప్రతి నెల వారి కుటుంబ సభ్యులు ఈడబ్బులను ఖాతాల నుంచి తీసుకోవడం జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. జూలై నెలలోనే 90 వేలను 87 మందికి జమ చేశారు. గతంలో ఆన్‌లైన్ కాకముందు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా మిగిలిపోయిన 3 లక్షలను కూడా ఇంత వరకు అధికారులు ఖాతాల్లో జమ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మంగళవారం డీఆర్‌డీఏ జిల్లా అధికారి ఆదేశాల మేరకు ఏపీవో (పెన్షన్) పాపారావు ఆధ్వర్యంలో పరిశీలన జరిపారు. పూర్తిగా పరిశీలన జరిపి నివేదికలు రూపొందిస్తామని తెలిపారు.



పింఛన్లను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ ఏపీవో, సిబ్బంది

పేదలందరికీ న్యాయం చేస్తాం

●ఆర్డీవో పాండురంగ

కోనరావుపేట : భూములు లేని దళితులందరికి మూడు ఎకరాల భూమి ఇవ్వడానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని రాజన్న సిరిసిల్ల ఆర్డీవో పాండురంగ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం భూములు లేని దళితులను ఎంపిక చేయడం కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం కుటుంబాలు 146 ఉండగా భూములు లేని నిరుపేదలు 37 మంది ఉన్నారని ఇందుకోసం 97 ఎకరాల భూమిని ఎంపిక చేశామని అన్నారు. 20 గుంటల లోపు భూమి ఉన్న వారు దీని కోసం అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, సర్పంచ్ లచ్చవ్వ, ఉపసర్పంచ్ పర్శరాములుగౌడ్, ఎంపీటీసీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో పాండురంగ

కోదండరామ్‌ను అడ్డుకోవడాన్ని ఖండించిన బీజేపీ నాయకులు

సిరిసిల్ల టౌన్ : అమరవీరుల స్ఫూర్తియాత్ర మూడో విడతగా ముఖ్యమంత్రి నియోజకవర్గం గజ్వేల్‌లో నిర్వహిస్తుండగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను పోలీసులు అడుగడుగునా అడ్డుకోవడాన్ని టీజేఏసీ నాయకులు ఖండించారు. మంగళవారం సిరిసిల్లలో వారు మాట్లాడుతూ నిర్బంధాల మధ్య స్ఫూర్తియాత్ర విజయవంతంగా సాగిందని అన్నారు. ఈ సమావేశంలో టీజేఏసీ జిల్లా కన్వీనర్ బియ్యంకార్ శ్రీనివాస్, జిల్లా కో ఆర్డినేటర్ కోడం శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ బొబ్బల మల్లేషంయాదవ్, నాయకులు ఎడమల ప్రభాకర్‌రెడ్డి, వేముల సత్యనారాయణ, గణేష్‌లు పాల్గొన్నారు.

హరిత ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాలి

● మహిళలకు పండ్ల మొక్కల పంపిణీ



పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ప్రత్యేకాధికారి

ఇల్లంతకుంట : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరిత ఉద్యమంలో మహిళలు క్రియాశీలక పాత్ర పోషించాలని ఎంపీపీ గుడిసె అయిలయ్యయాదవ్, ప్రత్యేకాధికారి శ్రీధర్‌లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ మండలంలో అన్నిశాఖల ఆధ్వర్యంలో 11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఐదు లక్షల మొక్కలు నాటామని తెలిపారు. గాలిపెల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సంధ్యారాణి, ఎక్సైజ్ ఎస్ఐ భారతి, ఏపీఎం వాణిశ్రీ, ఏపీవో సబిత, సాక్షరభారత్ కోఆర్డినేటర్ దేవేందర్‌లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న వెంగళ శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభను జయప్రదం చేయాలని టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5న హైదరాబాద్‌లో మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహాసభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హోంశాఖ, కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పాల్గొంటున్నారని, జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొండ రాజేశం, కార్మికులు సత్యవతి, భాగ్య, శకుంతల, సునీల్, రాజవ్వ, రాజేశ్వరి, రాములులు పాల్గొన్నారు.

పుస్తె, మట్టెలు అందజేత

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణం సుభాష్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీపతి సౌమ్య వివాహం కోసం పద్మశాలి కల్యాణ భవన కమిటీ పుస్తె మట్టెలను మంగళవారం చేనేత జౌళి శాఖ ఏడీ అశోక్‌రావు చేతుల మీదుగా అందించారు. వధువు తల్లి సుభాష్‌నగర్‌లో బీడీ కార్మికురాలిగా అద్దె ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన్ అధ్యక్షుడు గడ్డం విఠల్, కౌన్సిలర్ దార్నం అరుణ, కార్యదర్శి భాలయ్య, డైరెక్టర్ చేరాల శ్రీనివాస్, వేముల మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.



పుస్తె మట్టెలు అందిస్తున్న ఏడీ

టీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల మండల టీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య రెడ్డి నాయక్‌ను మంగళవారం సాయంత్రం టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ పరామర్శించారు. టీఆర్ఎస్ నాయకుడు రెడ్డినాయక్ తండ్రి కాలునాయక్ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొండూరి రవీందర్‌రావు మండలంలోని పెద్దూర్ గ్రామ శివారులోని దూప్యా తండాకు వెళ్లి రెడ్డినాయక్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అగ్గిరాములు, జూపెల్లి శ్రీనాథ్‌రావు, ఆదిపెల్లి దేవయ్య, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకరటరమణారావు, నేరెళ్ల సింగిల్‌విండో చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జెట్టి దేవయ్య, కొంపెల్లి మహేష్, తదితరులు ఉన్నారు.

కంకర రోడ్డుతో కష్టాలు

● నత్తనడకన బీటీ రోడ్డు పనులు
● అవస్థలు పడుతున్న వాహనదారులు
● చోద్యం చూస్తున్నఅధికారులు

సిరిసిల్ల రూరల్ : కంకర రోడ్డుతో కష్టాలు తప్పడం లేదు. డబుల్ రోడ్డు పనులు నత్తనడక కొనసాగుతుండడంతో వాహనదారులు, ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. సిరిసిల్ల మండలం చంద్రంపేట నుంచి కోనరావుపేట మండలం మర్రిమడ్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి పంచాతియతీ రాజ్ శాఖ నుంచి రూ. 3 కోట్ల 60 లక్షల నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులను 2015 అక్టోబర్ 2న మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనులను నత్తడకన కొనసాగుతున్నాయి. సిరిసిల్ల నుంచి మర్రిమడ్ల వెళ్లి వచ్చే ప్రజలు, వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు.

మండలంలోని చంద్రంపేట నుంచి కోనరావుపేట మండలం కొలనూర్ వరకు రోడ్డు పనులను 20 రోజుల క్రితం కాంట్రాక్టర్ ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డును తొలగించి డబుల్ రోడ్డుగా మార్చి కంకర పోసి వదిలివేయడంతో వాహనాల రాకపోకలతో కంకర పైకి తేలి వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 20 రోజుల నుంచి రోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కంకర రోడ్డుపై వాహనాలు వెళ్లడంతో దుమ్ములేచి ఇండ్లలోకి రావడమే కాకుండా ద్విచక్రవాహన దారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి డబుల్‌రోడ్డు నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయించి వాహనదారుల కష్టాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.



చంద్రంపేటలో కంకరవేసి వదలి వేసిన రోడ్డు

కంకర రోడ్డుతో అవస్థలు పడుతున్నాం...

– వీరగోని చందుగౌడ్, చంద్రంపేట



చంద్రంపేట గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ఉన్న రోడ్డును తొలగించి కంకర రోడ్డు వేసి వదిలేశారు. 20 రోజుల నుంచి అవస్థలు పడుతున్నాం. కంకర రోడ్డుపై వాహనాలు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పనులను తొందరగా పూర్తి చేసి చంద్రంపేట ప్రజల కష్టాలు తీర్చాలి

దుమ్మును తట్టుకోలేకపోతున్నాం..

– కంది భాస్కర్‌రెడ్డి, చంద్రంపేట



డబుల్ రోడ్డు నిర్మాణంతో వచ్చే దుమ్ము వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో వేసిన కంకర రోడ్డుపై వాహనాలు వెళ్తుండడంతో కంకర పైకి లేచి నడిచేందుకు కూడా వీలు లేకుండా పోయింది. కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తుండడంతో నాణ్యత లోపిస్తోంది. అధికారులేమో చోద్యం చూస్తున్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు



ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్లలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ వ్యధలను గుర్తించిన కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావులు తమ సర్వీసును క్రమబద్ధీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అష్టకాల సందీప్, వెంకట్రావు, రాజేశ్, దూడం సత్యం, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

కందెనకుంట మరమ్మతు పనులు పరిశీలించిన డీఆర్వో

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి గ్రామం లో చేపట్టిన కందెనకుంట మరమ్మత్తు పనులను మం గళవారం డీఆర్వో పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ప్యాకేజి కింద కందెనకుంటకు రూ. 11 లక్షలు కేటాయించిందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు పూర్తిచేయాలని సూచించారు కుంటలోకి నీరు వచ్చే కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడం వల్ల లక్ష్యం నెరవేరుతుందన్నారు. చెరువు గట్టుపై మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుకుటి విజయలక్ష్మిమల్లేశం, ఎంపీటీసీ కేశవేని రాజేశం, డీఐవో ప్రభాకర్, డీఈ అరుణ్‌కుమార్, ఏఈ వేణుగోపాల్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.



డీఆర్వో

వేతనాలు పెంచి బదిలీలు చేపట్టాలి

● మండల సమాఖ్యల సంక్షేమ సంఘం వినతి

తంగళ్లపల్లి: వేతనాలు పెంచి స్వంత మండలాలకు బదిలీ చేయాలని మండల సమాఖ్య ఉద్యోగుల సం క్షేమ సంఘం అడిషనల్ డీఆర్‌డీవో మదన్ మోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పన్నెండేళ్లుగా పని చేస్తున్న తమకు చాలిచాలనీ వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని అన్నారు. మాకు సర్క్యులర్ నెంబర్ 261 హెచ్‌ఆర్ సెర్ఫ్ 2013 అమలు చేస్తామని సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కూడా చేశారన్నారు. కాని ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీబీవో హెఆర్ పాలసీ వర్తింపజేయడంతో పాటు సెర్ఫ్ పాలసీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య నాయకులు నరేష్, నాగలక్ష్మి, కల్యాణి, సునీతలు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న సమాఖ్య సిబ్బంది

సభకు నష్టం చేసినా బాధితుల పరామర్శలు సఫలీకృతం

● కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ : నేరేళ్ల సంఘటన, టీఆర్ఎస్ అవినీతి పాలనపై చలో సిరిసిల్ల, బహిరంగ సభకు నష్టం చేసినా బాధితుల పరామర్శలు సఫలీకృతమయ్యాయని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్నటి వరకు యావత్ భారతదేశం సిరిసిల్ల వైపు చూసిందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను బయట పెట్టాలని బహిరంగ సభను ఏర్పాటు చేసి పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అతిథిగా ఆహ్వానించామని అన్నారు. జూలై 31న బహిరంగ సభ అనుమతి కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలకు దరఖాస్తులు చేసుకోగా జూలై 29 అర్ధరాత్రి తర్వాత వివిధ కారణాలు తెలుపుతూ అనుమతి ఇవ్వలేమని పత్రాలను ఇచ్చారని అన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ హైకోర్టును ఆశ్రయిందని, సిరిసిల్లలో సభను అడ్డుకోవడం కోసం పోలీసులు 30 యాక్ట్‌ను పెట్టారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులను బహిరంగ సభకు రాకుండా పోలీసులు అడ్డుకోని అక్రమ అరెస్టులు చేశారని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, మాజీ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంగీతం శ్రీనివాస్

విద్యాహక్కు చట్టంపై రేపు అవగాహన

బోయినపల్లి : విద్యాహక్కు చట్టంపై ఈ నెల 3న మండలంలోని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, ఎస్ఎమ్‌సీ ఛైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో సుధాకర్‌రావు తెలిపారు. ఎమ్మార్సీ కార్యాలయంలో శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎమ్ఎస్‌సీ ఛైర్మన్‌లు పాల్గొనాలని ఆయన కోరారు.

హరితహారంలో భాగస్వామ్యం కావాలి

- ఎంపీపీ రంగు వెంకటేశ్

వేములవాడ టౌన్: ప్రతి ఒక్కరు హరితహారంలో భాగ స్వామ్యం కావాలని ఎంపీపీ రంగు వెంకటేశ్ అన్నారు. నూక లమర్రి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో డీవైఎస్‌వోతో కలిసి ఎంపీ పీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్య క్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు 35 శాతం మొక్కలు నాటామన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి మం డలాన్ని మొదటి స్థానంలో నిలుపేందుకు అధికారులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం డీవైఎస్‌వో అనిల్ కు మార్ మాట్లాడుతూ యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు హరితహారం కార్యక్రమంలో పాల్గొన డం అభినందనీయం అన్నారు. క్రీడలకు నిలయం నూకల మర్రి గ్రామం అన్నారు. జిల్లా నుంచి క్రీడలకు నూకలమర్రి గ్రామానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తానని అన్నారు. కాగా మల్లారం గ్రామంలో ఎంపీటీసీ కనపర్తి లలిత అంజయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ రంగు వెంకటేశ్ ఇంటింటికి మొక్క లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర నాయకులు సోమినేని బాలు, సర్పంచ్ పిట్టల వెంక టేశ్‌కుమార్, వైస్ ఎంపీపీ పెండ్యాల తిరుపతి, ఉపాధ్యా యులు రమణ, భూమేష్, యువకులు బోడ్డు ప్రశాంత్, తిరుపతి, సుమంత్, సతీష్, లింగయ్య పాల్గొన్నారు.


నూకలమర్రిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ

మొక్కలు నాటి సంరక్షించాలి

● ఎస్ఐ రమేశ్


కోనరావుపేటలో మొక్కలు నాటుతున్న ఎస్ఐ

కోనరావు పేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరి తహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బా ధ్యత తీసుకోవాలని ఎస్ఐ రమేశ్ అన్నారు. బావుసాయిపేట గ్రా మంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అటవీ సంపద పెరిగితేనే మానవ మనుగడకు జీవనాధార మని అన్నారు. కార్యక్రమంలో నందుగౌడ్, తిరుపతియాదవ్, గ్రామ స్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

-జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్


మాట్లాడుతున్న డీఆర్‌వో శ్యాంప్రసాద్

వేములవాడ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఓటు హక్కుపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డీఆర్‌వో శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన అం దరూ ఓటరు జాబితాలో తమ పేరు న మోదు చేసుకోవాలని, ఎన్ని కలలో ఓటును సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఎన్నికల వ్యవస్థ ద్వారానే దేశంలో మార్పు సాధ్య మవుతుందని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ శ్రీని వాస్, ప్రిన్సిపాల్ సత్యవర్ధన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేసీ తీరుపై వీఆర్వోల నిరసన


వినతిపత్రం సమర్పిస్తున్న వీఆర్‌వోలు

కోనరావు పేట: మహబూబ్‌నగర్ జేసీ తీరును నిరసిస్తూ మండల వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ తహసీల్దార్ సదానందంకు మంగళ వారం వినతిపత్రం సమర్పించారు. జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల గట్టుస్వామి, కరీంనగర్ జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు పొక్కిలి దేవయ్య మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా జేసీ ధర్మపురం వీఆర్వోపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వీఆర్వోలు చంద్ర మోహన్, రాజయ్య, రాజు, బాలదుర్గయ్య, భూమయ్య, రవి, శంకర య్య పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి రుబెల్లా టీకా వేయించాలి

వేములవాడ : మీజిల్స్ రుబెల్లా టీకాను 9 నెలలు నిండిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వేసే విధంగా చూడాలని వేములవాడ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఆర్.మహేశ్‌రావు అన్నారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. డాక్టర్ మహేశ్‌రావు మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 9 నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి ఒక్కరికి టీకా ఇవ్వాలన్నారు. సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్లు బాలయ్య, మహేందర్, సుశీల, సరోజ, పాల్గొన్నారు.

ఘనంగా తిలక్ వర్ధంతి


నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

చందుర్తి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 97వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్ర మంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యా యులు నరేష్ విద్యార్థులు పాల్గొన్నా రు.

పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రుద్రంగి: ప్రభుత్వం నిరుపేద ఆర్యవైశ్యుల కోసం వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి దేవేందర్‌గుప్త అన్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు మంగళవారం పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పథకాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.

బాలికలకు నాణ్యమైన విద్య: డీఈవో రాధాకిషన్


ప్రవేశపత్రాలను అందజేస్తున్న అధికారులు

రుద్రంగి : బాలికలకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని మోడల్‌స్కూల్ డైరెక్టర్ కె.సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్‌లు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పేద బాలికల విద్య కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కొడిమ్యాల సత్యనారాయణ, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి మంకు వనిత, సీఆర్‌టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్‌టీలోకి ఆర్జిత సేవలు

- వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలోని ఆర్జిత సేవలను జీఎస్‌టీలోకి వస్తాయని వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆలయ అధికారులతో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి జీఎస్‌టీని తీసుకువచ్చిన నేపథ్యంలో జీఎస్‌టీలోకి వచ్చే పరిధిలోకి వచ్చేవి రాని వాటిపై ఆలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. శాశ్వత పూజల విరాళాలు, స్వామి వారి ప్రసాదాలు అన్నాదాన విరాళాల మొక్కులు, తలనీలాల టికెట్‌లపై సేవ పన్నుభారం ఉండదన్నారు. స్వామి వారి ఆర్జిత సేవలపై సేవ పన్నుభారం ఉంటుందని అని తెలిపారు. సమావేశంలో ఆలయ ఇవో దూస రాజేశ్వర్, సిటీవో ప్రమోద, ఏసిటివో భిక్షపతి, ఇన్స్‌పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యోగులకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయి


రాజన్న చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

వేములవాడ: చేసిన సేవలే ఉద్యోగులకు గుర్తింపనిస్తాయని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థాన ఆలయ ఈవో దూస రాజేశ్వర్ అన్నారు. రాజన్న ఆలయంలో ఉప ప్రధాన అర్చకులు నందగిరి భాను, మగన్ లాల్‌ల పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మఖ్యఅతిథిగా హజరైన ఈవో మాట్లాడుతూ భాను, మగన్‌లాల్ శ్రీ స్వామి వారికి చేసిన సేవలు ఎనలేనివి కొనియాడారు. అనంతరం నందగిరి భాను దంపతులను, మగన్ లాల్ దంపతులను ఈవో శాలువతో సన్మానం చేసి రాజన్న చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కళ్యాణి



చందుర్తి: మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా భీమరాజు కళ్యాణిని నియమిం చినట్లు జిల్లా అధ్యక్షురాలు మడుపు శ్రీదేవి ఉ త్తర్వులను జారీ చేశారు. మండలంలోని రామన్నపేట గ్రామ సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న కళ్యాణిని రాష్ట్ర అధ్యక్షురాలు నేరెళ్ల శారద ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. కళ్యాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన నేరెళ్ల శారదకు, మడుపు శ్రీదేవిలకు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్‌గా అహ్మాద్



వేములవాడ: పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎం.ఎ.అహ్మాద్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఎల్లయ్యపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యం లో ఆయనను తొలగించారు. ఆయన స్థానం లో అహ్మాద్‌ను నియమిస్తూ తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల కార్యదర్శి షఫీయుల్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎం.ఎ.అహ్మాద్ ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి

చందుర్తి: చైనా వస్తువులను బహిష్కరించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు బత్తులవార్ మోహన్ అన్నారు. మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ, జాతీయ స్వదేశీ సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ల గంగాధర్, లోకోజి సతీశ్, దుర్శెటి రాజు, కీసరి వెంకట్, మేర్గు తిరుపతి, సుంకి శ్రీనివాస్, బిక్కు రాములు, మర్రి నిశాంత్, మేడిశెట్టి మణికంఠ, సాగర్, సురేశ్, కోన రమేశ్, తూం సాయి, శేఖర్ పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాల పంపిణీ

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని సహకార సంఘ భవనంలో రైతులకు పంటరుణాలను పంపిణీ చేశారు. అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 560 మంది రైతులకు రూ. కోటి 15 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు. మరో రూ. 60 లక్షల రుణాలను త్వరలోనే రైతులకు అందజేస్తామని అన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించడంతో పాటు డిపాజిట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింహ్మారెడ్డి, కనుకయ్య, కృష్ణారెడ్డి, వసంతనర్సయ్య, నరేష్, భూపతిరెడ్డి, కౌంసవ్వ, ముత్యంరెడ్డి, పోచయ్య, శంకరయ్య, సీఈవో రవీందర్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'నేరెళ్ల ఘటనను రాజకీయం చేస్తున్న ప్రతిపక్షాలు'



గంభీరావుపేటలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట : నేరేళ్ల సంఘటననుకావాలనే ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నేతలు ఉనికిని చాటుకోవడానికే నేరెళ్ల సంఘటనను రాద్ధాంతం చేస్తున్నారని, సాధారణ సంఘటనను గల్లీ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయివరకు తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లింగన్నగారి దయాకర్‌రావు, పట్టణ శాఖ అధ్యక్షుడు గంద్యాడపు రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లేశం, సర్పంచ్‌లు భూలక్ష్మి, ఎల్లయ్య, ఎంపీటీసీ కమలాకర్‌రెడ్డి, మండల కోఅప్షన్ సభ్యుడు మహాబూబ్ అలీ, నాయకులు కమ్మరి రాజారాం, నారాయణరావు, శ్రీకాంత్‌రెడ్డి, లింగం యాదవ్, రాజనర్సు, అంజిరెడ్డి, శంకర్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, హైమద్, అభిలాష్, బాలరాజు, కిషన్‌రావు, జంషీద్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులుఉన్నారు.

'మచ్చలేని మనిషి కేటీఆర్..'



మాట్లాడుతున్న మహిళా ప్రజాప్రతినిధులు

తంగళ్లపల్లి: నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతు మచ్చ లేని మనిషి కేటీఆర్‌పై ప్రతిపక్షాలు బురదజల్లుతున్నాయని మహిళ ప్రజాప్రతినిధులు పూర్మాణి మంజుల, జూపల్లి శ్రీలత, పుసపెల్లి సరస్వతిలు విమర్శించారు. మంగళవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాలుకు మట్టి అట్టకుండా ప్రతి గల్లీలో సీసీ రోడ్లు నిర్మాణాలతో పాటు ప్రతి గ్రామానికి తారు రోడ్డు ఏర్పాటు చేసి రవాణ సౌకర్యం మెరుగు పరిచిన ఘనత కేటీఆర్‌ది అన్నారు. ప్రశాంతంగా ఉన్న నేరెళ్లను చూపిస్తూ కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో అంకరాపు అనిత, పడిగెల మానస, కోడం సంధ్యారాణి, పుర్మాణి కనకలక్ష్మి, మోర నిర్మలలు ఉన్నారు.

'కేటీఆర్ బాధ్యత వహించాలనడం సరికాదు'

ఎల్లారెడ్డిపేట : రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే కాంగ్రెస్ అధిష్టానం తాపత్రయపడుతోందని, కేటీఆర్ పూర్తి బాధ్యత వహించాలని సమంజసం కాదని ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ తోట ఆగయ్య, ఏ ఎంసీ చైర్మన్ అందె సుభాష్‌లు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనకు కేటీఆర్ ఎలా దోషి అవుతారని, గోరంత సంఘటనను కొండంతగా చెపుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం ఇకనైనా మానుకోవాలని స్పష్టం చేశారు. ఈసమావేశంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంబాల మల్లారెడ్డి, ఎలుసాని మోహన్, హసన్, సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణారెడ్డి, బాలరాజు నర్సాగౌడ్, నర్సింహరెడ్డి, నంది కిషన్, పులి రమేశ్, భాస్కర్‌గౌడ్, జబ్బర్, రామస్వామి, దేవేందర్‌యాదవ్, పొన్నాల మల్లారెడ్డి, మల్లేశంయాదవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మొసలి కన్నీళ్లను ప్రజలు నమ్మరు..

● మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్ : నేరెళ్ల సంఘటనపై కాంగ్రెస్ మొసలి కన్నీళ్లను ప్రజలు నమ్మరని మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు గోరంత విషయాన్ని కొండంత చేస్తున్నారని ఆరోపించారు. పరామర్శలకంటే పార్టీ కదలిక కోసం ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. వాస్తవాలను మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్తామని బాధ్యులు ఎవరైనా సరే చర్యలు తీసుకోమాంటామని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న విషయం ప్రజలకు తెలుసని అన్నారు. మంత్రి కేటీఆర్ సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి దాదాపు 100 కోట్లు కేటాయించారని రాజకీయంగా మచ్చ లేకుండా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పెడపెబ్బలు పెడుతూ ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు చేసి అబాసుపాలైనాయని అన్నారు. చలో సిరిసిల్లకు కాంగ్రెస్ పిలుపునిచ్చిన కేసీఆర్, కేటీఆర్‌లపై గౌరవంతో ప్రజలు రాలేదని అన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం నర్సయ్య మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జాతీయ సమస్యగా వ్యవహరించాయని అన్నారు. విజ్ఞత లేకుండా వ్యవహరించడం వల్లనే ప్రజలు రాలేదని అన్నారు. ప్రజల నుంచి సానుభూతి కోసమే పరామర్శలు, బహిరంగ సభలతో ప్రజల ముందుకు వస్తున్నారని, ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి యత్నిస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనకయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ దార్నం లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు యెల్లె లక్ష్మినారాయణ, మంచె శ్రీను, హన్మంతు నాయక్, శ్రీ లక్ష్మీవేంకటేశ్వర చైర్మన్ బైరి ప్రభాకర్, సెస్ మాజీ వైస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, నాయకులు గడ్డం భూంరెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

పేదలకు బియ్యం, కిరాణం సామగ్రి పంపిణీ

తంగళ్లపల్లి: పేదలకు బియ్యం.. కిరాణం సాతిమగ్రిని గల్ఫ్ ప్రవాసీ రాధారపు సత్యం వితరణగా ఇవ్వగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిక్కాల రామరావు, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ తోట ఆగయ్య చేతుల మీదుగా ఆందజేశారు. ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన సామాజిక సేవా కార ్యకర్త, గల్ఫ్ ప్రవాసీ సత్యం కూతురు మేఘన పుట్టిన రోజు సందర్భంగా పది కుటుంబాలకు సుమారు 40వేల రుపాయాల విలువైన బియ్యం, కిరాణ సామగ్రిని వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఏస్ నాయకులు పుర్మాణి లింగారెడ్డి, జుపల్లి శ్రీనాథ్‌రావు, గజభీంకర్ రాజన్న,అంకారపు రవీందర్, పొన్న లక్ష్మణ్‌గౌడ్, మీరాల భాస్కర్ యాదవ్, కొత్త సంతోష్‌గౌడ్, మంత్రి శ్రీవర్ధన్, సరిదెన సత్యకుమార్‌రావు, మోతె మహేశ్ తదితరులు పాల్గొన్నారు



సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

గల్ఫ్ నుంచి స్వగ్రామం చేరిన మృతదేహం

● బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి: స్థానికులు

గంభీరావుపేట : మండలంలోని నాగంపేట తండాకు చెందిన భూక్య శంకర్ మృతదేహం గల్ఫ్ నుంచి మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. శంకర్ మస్కట్‌లో జూలై 5న గుండెపోటుతో మృతిచెందాడు. 26 రోజులకు గల్ఫ్ నుంచి స్వగ్రామమైన నాగంపేటకు మృతదేహం చేరింది. రేండేళ్ల క్రితం కంపెనీ వీసాపై రూ. 2 లక్షలు అప్పు చేసి శంకర్ గల్ఫ్ వెళ్లాడు. కంపెనీలో చాలీచాలని జీతం ఉండడంతో ఏడాది కిందటే శంకర్ కలివెలి అయి బయట పనిచేస్తున్నాడు. గల్ఫ్‌లో పని సరిగా లేక ఇక్కడ చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో శంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఉన్నట్టుండి ఛాతీలో నోప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే మృతిచెందాడు. మంత్రి కేటీఆర్ చోరవ తీసుకోని గల్ఫ్ దేశ ప్రతినిధితో మాట్లాడి మృతదేహన్ని తొందరగా తెప్పించడానికి కృషి చేశాడు. మృతుడికి భార్య లలిత, కూతురు సంజన, కొడుకు తిరుపతి ఉన్నారు. బాధిత కుటుంభాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

కాంగ్రెస్ సినిమా అట్టర్‌ఫ్లాప్...

● ఎల్లారెడ్డిపేట జడ్పీటీసి ఆగయ్య, సెస్ చైర్మన్ లక్ష్మారెడ్డి,

తంగళ్లపల్లి: ఉత్తమ్‌కుమార్ కథ దర్శకత్వంతో తీసిన నేరెళ్ల సినిమా ఆట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎల్లారెడ్డిపేట జడ్పీటీసి తోట ఆగయ్య ఘాటుగా విమర్శించారు. మంగళవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి కల్యాణ మండపంలో టీఆర్ఏస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకుల సమావేశం మండల శాఖ అధ్యక్షులు అంకరాపు రవీందర్ అధ్యక్షతన జరిగింది. నేరెళ్ల సంఘటనలో మంత్రి కేటీఆర్, ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం తోట ఆగయ్య,సెస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు చిక్కాల రామరావు, అంకారపు రవీందర్, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, తంగళ్లపల్లి దేవయ్యలు మాట్లాడుతూ ఇక్కడ హీరోలు సినిమాను పండించడంలేదని ఢిల్లీ నుంచి హీరోలను తెచ్చిన సినిమా అట్టర్ ప్లాఫ్ అయ్యిందని విమర్శించారు. నేరెళ్ల సంఘటన దురదృష్టకరమైందని దానిని ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని, మంత్రి కేటీఆర్‌ను ప్రభుత్వాన్ని లాగుతుందని అన్నారు.

ఈ సంఘటనలో ఐదుగురు బీసీలు, ముగ్గురు దళితులున్నారని కేవలం దళితులపైనే దాడులు జరిగాయాని మీరాకుమార్ భూతద్దంలో చూపెట్టి మాట్లాడించడం కాంగ్రెస్ నాయకుల తీరు ప్రజలకు అర్థం అవుతుందని విమర్శించారు. సుదీర్ఘంగా గంట పాటు నేరెళ్ల సంఘటనపై పలు అంశాలను నాయకులు మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ జూపల్లి శ్రీలత, మాజీ ఎంపీపీ దడిగెల కమలాభాయి, పుర్మాణి లింగారెడ్డి, వోజ్జెల అగ్గిరాములు, జుపల్లి శ్రీనాథ్‌రావు, దడిగెల శ్రావణ్‌రావు, గజభీంకర్ రాజన్న, బండి దేవదాస్, మాట్ల మధు, పడిగెల రాజు, మాట్ల శంకర్, గుగ్గిళ్ల ఆంజయ్య, క్యారం జగత్, హమీద్, చిలివేరి చిరంజీవి, అంకారపు అనిత, పుసపెల్లి సరస్వతి, పడిగెల మానస తదితరులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

నేరెళ్ల ఘటన బాధితులకు బెయిల్ మంజూరు

కరీంనగర్ క్రైం/లీగల్/సిరిసిల్ల: ఇసుక లారీలను దహనం చేశారనే కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఎనిమిది మందికి మంగళవారం కరీంనగర్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో వారు బుధవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

జూలై 2న జిల్లెల్ల వద్ద ఇసుక లారీ ఢీకొని ఎరుకల భూమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆరు ఇసుక లారీలను దహనం చేసి మరికొన్నింటిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులు కొందరిని బాధ్యులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. అందులో ఎనిమిది మందిని జూలై 4న అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారణ చేపట్టి 9న కోర్టులో హాజరుపర్చారు. అదేరోజు కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. అయితే తీవ్ర గాయాలున్న కారణంగా జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ ఆ ఎనిమిది మందిని రిమాండ్‌కు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో సిరిసిల్ల పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల

నేడు జైలు నుంచి విడుదల

అనంతరం కోర్టు ద్వారా మళ్లీ జైలుకు తరలించారు. అనంతరం బాధితులు పసుల ఈశ్వర్, చీకోటి శ్రీనివాస్, చెప్యాల బాలరాజు, బోల హరీశ్, గంధం గోపాల్, బాణయ్య, గణేశ్, బత్తుల మహేశ్‌లను చికిత్స కోసం జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వారాలపాటు చికిత్స అనంతరం జైలుకు తరలించారు. ఈ ఘటనపై పలు పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నేతలు, విరసం నేత వరవరరావు బాధితులను పరామర్శించి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. కాగా బాధితుల తరపున బెయిల్ కోసం దరఖాస్తు చేయగా మంగళవారం షరతులతో కూడిన బెయిల్ కరీంనగర్ కోర్టు మంజూరు చేసింది. ఒక్కొక్క వ్యక్తి రూ.10 వేల వంతున ఇద్దరి పూచీకత్తును సమర్పించాలని, నెల రోజులపాటు వేములవాడలో ఉండాలని, వేములవాడ వదిలి ఎక్కడికి వెళ్లరాదని, వారంలో రెండు రోజులు బుధ, ఆదివారాల్లో స్థానిక పోలీసు ఠాణాలో హాజరుకావాలని, అత్యవసర పరిస్థితుల్లో వేములవాడ నుంచి పోయేందుకు కోర్టు అనుమతి పొందాలని షరతులను విధించింది. ఈ మేరకు కరీంనగర్ కోర్టు బెయిల్ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం రాత్రి వరకు బెయిల్ మంజూరి కాపీలు జైలుకు అందకపోవడంతో వారిని బుధవారం విడుదల చేయనున్నారు. కరీంనగర్ కోర్టు ఇచ్చిన బెయిల్ మంజూరు పత్రాలు సిరిసిల్ల కోర్టుకు అందిన తర్వాత పూచీకత్తును సమర్పించిన తర్వాత ఆ పత్రాలు కరీంనగర్ జైలుకు అందితేనే విడుదల అవుతారు. ఈ ప్రక్రియ అంతా ముగిసే సరికి బుధవారం సాయంత్రం కావచ్చని అధికారులు తెలిపారు. కాగా నేరెళ్ల, రాంచంద్రాపూర్, జిల్లెల్ల గ్రామాలకు చెందిన బాధితులకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు ఒరిస్సా కూలీ మృతి

మంథని (రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం బోర్ వేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన ఉమాగౌడ్(31) అనే కూలీ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బోరు వేస్తుండగా మిషన్ ఆపరేటర్ రామకాంతుల రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రిల్‌ను స్పీడ్‌గా పైకి ఎత్తడంతో అక్కడే పని చేస్తున్న ఉమాగౌడ్ ఛాతీపై బరువు గల పైప్ రాడ్ పడటంతో కింద పడిపోయాడు. దీంతో తోటి కూలీలు హుటాహుటిన పెద్దపల్లి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోలో నుంచి కిందపడి వృద్ధురాలి మృతి

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ (60) అనే వృద్ధురాలు వంకాయగూడెం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటమ్మ కరీంనగర్ నుంచి మొలంగూర్‌కు ఆటోలో వస్తుండగా ఆటోలో నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటమ్మను హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏటీఎం మోసం...

● రూ.50 వేలు డ్రా

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన ములుగూరు రాములు అనే రిటైర్డ్ ఉద్యోగి ఏటీఎం కార్డును మార్చిన గుర్తు తెలియని వ్యక్తి అతని ఖాతాలోని రూ.50 వేలు డ్రా చేశాడు. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. రాములు మంగళవారం తన ఏటీఎం కార్డును తీసుకుని మంకమ్మతోటలోని ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేస్తున్నట్లు నటించాడు. దీనిని గమనించని రాములు తన ఏటీఎం కార్డుతో జీతం డబ్బులు డ్రా చేయటానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న ఆ వ్యక్తి తను సహాయం చేస్తున్నట్లు నటించి రాములు కార్డును తారుమారు చేశాడు. ఇది గమనించని రాములు ఏటీఎంలో డబ్బులు రాలేదని భావించి ఇంటికి వెళ్లిపోయాడు. కొంతసేపటి తరువాత అనుమానంతో ఖాతాను పరిశీలించగా రూ.50 వేలు డ్రా అయినట్లు గుర్తించి లబోదిబోమన్నాడు. దీంతో రాములు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మద్యానికి బానిసైన సింగరేణి కార్మికుడు గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి మండలంలోని రత్నాపూర్ శివరాంనగర్‌లో పేపర్‌బాయ్‌గా పని చేసే ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



శంకరయ్య మృతదేహం



నిరీక్షన్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని అడ్డగుంటపల్లిలో నివాసముండే నాంపల్లి శంకరయ్య(55) సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2 ఇంక్లైన్‌లో పనిచేసే శంకరయ్య గత కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో పక్షవాతం వచ్చింది. విధులకు వెళ్లకపోవడంతో సింగరేణి నోటీసు పంపింది. ఈ మధ్యకాలంలో శంకరయ్య మానసిక పరిస్థితి బాగా లేక భార్య గంగమ్మను బండలతో కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతుండడంతో ఆమె హైదరాబాద్‌లో ఉన్న తన కొడుకు వద్దకు రెండు నెలల క్రితం వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న శంకరయ్య మనోవేదనతో రాత్రి ఇంటిపై ఉన్న సిమెంట్ పిల్లర్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ ఎస్ఐ దైవయ్య, ఏఎస్ఐ శారద ఘటన స్థలానికి చేరుకుని శంకరయ్య భార్య నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

శివరాంనగర్‌లో బాలుడి..

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి శివరాంనగర్‌లో చిప్పకుర్తి నిరీక్షన్(14) అనే బాలుడు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శంకర్‌యాదవ్ తెలిపారు. నిరీక్షన్ పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాడని, అతని వద్ద ఉన్న డబ్బుల కోసం ఏజెంట్ రాజు వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తూకంలో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

● కిలో బాటు.. తూకం 700గ్రాములు

జమ్మికుంట: తూకంలో మోసం చేస్తూ పోలీసులకు చిక్కాడు ఓ వ్యక్తి. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పూర్ణచందర్ అనే వ్యక్తి ఆటో ట్రాలీలో దానిమ్మకాయలు అమ్ముతూ ఉంటాడు. రోజులాగే కిలో రూ.50లు అంటూ విక్రయిస్తున్నాడు. తూకంపై అనుమానం వచ్చిన వినియోగదారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కిలో బాటును మరో చోట తూకం వేసి చూడగా, 700 గ్రాములు చూపించడంతో వెంటనే అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తూకంలో ఎవరైన మోసానికి పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



పూర్ణచందర్ అరెస్టను చూపిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

బంధువులను చూడడానికి ఆసుపత్రికి వెళ్లి ఒకరి మృతి

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బంధువులను చూడటానికి వెళ్లిన చెల్లోజు మురళీకృష్ణ(35) ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృతి చెందాడని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మూర్ఛ లేదా గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య చెల్లోజు రమ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గల్ఫ్ నుంచి స్వగ్రామానికి చేరిన మృతదేహం



శవ పేటిక వద్ద రోదిస్తున్న బంధువులు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట తండాకు చెందిన భూక్య శంకర్ మృతదేహం గల్ఫ్ నుంచి మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. శంకర్ మస్కట్‌లో జూలై 5న గుండెపోటుతో మృతి చెందాడు. 26 రోజులకు గల్ఫ్ నుంచి స్వగ్రామమైన నాగంపేటకు మృతదేహం చేరింది. రెండేళ్ల క్రితం కంపెనీ వీసాపై రూ.2 లక్షలు అప్పు చేసి శంకర్ గల్ఫ్ వెళ్లాడు. కంపెనీలో చాలీచాలనీ జీతం ఉండడంతో ఏడాది కిందటే శంకర్ కంపెనీ విడిచి బయట పనిచేస్తున్నాడు. గల్ఫ్‌లో పని సరిగా లేక ఇక్కడ చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో శంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందాడు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని గల్ఫ్ దేశ ప్రతినిధితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా తెప్పించడానికి కృషి చేశారు. మృతుడికి భార్య లలిత, కూతురు సంజన, కొడుకు తిరుపతి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

చొప్పదండిలో గంజాయి పట్టివేత



అరెస్టు చూపుతున్న సీఐ రమేశ్

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ చాంద్(25) మంగళవారం స్కూటర్ (ఏపీ15డి3240)పై చొప్పదండి వైపు వస్తుండగా గుమ్లాపూర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేయగా అరకిలో గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని చాంద్‌ను అరెస్టు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బందిని అభినందించారు. వారికి రివార్డులు అందజేయనున్నట్లు సీఐ తెలిపారు. కొత్తగూడెం జిల్లా నుంచి తక్కువ ధరకు చాంద్ గంజాయి కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నాడని సీఐ తెలిపారు.

అత్యాచార యత్నం. నిందితుడి అరెస్టు

మల్లాపూర్: మూడు రోజుల క్రితం ఓ బాలికపై అత్యాచార యత్నం చేసిన దాసరి పృథ్వీరాజ్ (19) అనే యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మొగిలిపేటలో బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారయత్నం చేసినట్లు తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

విదేశాలకు పంపిస్తానని మోసం

● కేసు నమోదు

కరీంనగర్ క్రైం: విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డకు చెందిన ఖజాజలాలొద్దీన్, అజ్మత్‌పురకు చెందిన షేక్ బురాన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేశామని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. అజ్మత్‌పురకు చెందిన మోయినొద్దీన్‌తో పాటు మరో ఇద్దరి వద్ద రూ.2.20 లక్షలు తీసుకుని మారిషస్‌కు పంపిస్తామని నమ్మబలికాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించకుండా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించక పోవడంతో వారు మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం

● ఆర్అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● మానేరుపై వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక మంత్రి ఈటలతో కలిసి శంకుస్థాపన

ముత్తారం: తమది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద మానేరు నదిపై నిర్మించనున్న వంతెనలే అందుకు నిదర్శనమని అర్అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలోని మానేరు నదిపై రూ.50 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మానేరు నదిపై రెండు వంతెనలు నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని అర్అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌ రావు స్పష్టం చేశారు. ఈటల ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు తమ శాఖ నుంచి రూ.283 కోట్లను అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు జీవోలు మాత్రమే ఇచ్చాయని, మంజూరైన నిధులను కూడా ఖర్చు చేయలేని దుస్థితిలో పాలించాయన్నారు. ఆరు సాగునీటి ప్రాజెక్టులకు ఫారెస్టు క్లియరెన్స్ తెచ్చిన ఘనత, ఉగాది నాటికి ఇంటింటికి తాగునీటిని సరఫరా చేసే ప్రక్రియ టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తమ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకే చిన్న సంఘటనకు కూడా ఢిల్లీ నుంచి నాయకులను రప్పించి రాద్ధాంతం



మాట్లాడుతున్న మంత్రి తమ్మల నాగేశ్వర్‌రావు

చేస్తున్నారని తెలిపారు.

ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నిజాం కాలం నుంచి నేటి వరకు మంథని నియోజకవర్గంలో నదులు, వాగులు దాటేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. 57ఏళ్ల పాలనలో గత ప్రభుత్వాలు మానేరునదిపై రెండు వంతెనలు నిర్మిస్తే, మూడు సంవత్సరాల్లోనే తమ ప్రభుత్వం మూడు వంతెనలు మంజూరు చేసిందన్నారు. ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద వంతెనల నిర్మాణంతో భూపాలపల్లి, వరంగల్ వెళ్లేందుకు ప్రజలకు రవాణా భారం తగ్గుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తోందని ప్రభుత్వ సలహాదారుడు వివేక్ తెలిపారు. ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ గత ఏడాది ఓడేడ్ వద్ద మానేరుపై వంతెననిర్మాణ పనులు ప్రారంభించినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సం వత్సరం గడువుకు వారం ముందే ఖమ్మంపల్లిలో మానేరుపై వంతెన నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముత్తారం, మల్హార్ మండలాలు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మూడేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం మానేరుపై రెండు వంతెనలు మంజూరు చేసిందన్నారు. మానేరు నదిపై రెండు చెక్ డ్యాంల మంజూరుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుతో రెండేళ్లలో ఉత్తర తెలంగాణ కోన సీమను తలపించబోతుందన్నారు. ఐకేపీ మండల సమాఖ్యకు మంజూరైన రూ.1.20 కోట్ల చెక్కును పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, ఐసీడీఎస్ ఆర్గనైజర్ విజయారెడ్డి, ఎంపీపీలు అత్తె చంద్రమౌళి, ఏగోళపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీలు మూల సరోజనపురుషోత్తంరెడ్డి, మందల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు ఎక్కేటి అనంతరెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, ఏఎంసీ చెర్మన్ మంజుల, కిరణ్, సర్పంచ్‌లు తీర్థాల లక్ష్మయ్య, చెలుకల అశోక్, ఇల్లెందుల అశోక్, శంకెసి రవీందర్, ఎంపీటీసీ బండారి సుధాకర్, శ్రీమల్ల ఆహల్య, నాయకులు పొతిపెద్ది కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ, ఏగోళపు శంకర్‌గౌడ్, రొడ్డ శ్రీనివాస్, బేతు కుమార్, మేడగోని సతీష్ పాల్గొన్నారు.

రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్

● జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు

● ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ఏర్పాటు కోసం రూ.7 కోట్లు మంజూరయినట్లు ఎంపీ వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణలోనే కరీంనగర్ ముఖ్య పట్టణమైనందున జిల్లా కేంద్రంలో సింథిటిక్ ట్రాక్‌ను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి విజయ్‌గోయల్‌ని కలిసి కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఖేలో ఇండియా పథకం కింద రూ. 7 కోట్లు మంజూరు చేశారు. ఈ ట్రాక్‌ను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతో ప్రాంతీయ పాఠశాలలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 250 మంది బాల బాలికలతో పాటు జిల్లాలోని క్రీడాకారులకు ఈ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను అతి తక్కువ కాలంలో తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డి దినకర్‌బాబులకు, సిబ్బంది అశోక్‌కుమార్, డీడీ రమణ, రవీందర్ తదితరులు సహకారమందించారు. కరీంనగర్‌కు మంజూరైన సింథిటిక్ ట్రాక్ రాష్ట్రంలోనే మూడోది. ఈ ట్రాక్ ఏర్పాటు వల్ల కరీంనగర్ జిల్లా క్రీడాకారులకే కాకుండా ఉత్తర తెలంగాణ అథ్లెటిక్ క్రీడాకారులకు వరప్రదాయని కానున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయి క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలతో పాటు ఒలంపిక్ మెడల్స్ సాధించే అవకాశం కలుగుతుంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు సైతం వేదికగా కరీంనగర్ నిలువనున్నది. ట్రాక్ నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌కు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల నుంచి షిర్డీ వరకు ప్రత్యేక రైలు

● రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కవిత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల నుంచి షిర్డీకి రైల్వే సర్వీస్‌ను పొడిగించాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయతో కలిసి ఆమె రైల్వే శాఖ మంత్రిని కలిశారు. జగిత్యాల జిల్లా కేంద్రమైనందున రైల్వే సర్వీస్‌ను పెంచి దేశవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచాలని కోరారు. జగిత్యాల వరకు తిరుపతి, లోకమాన్య సర్వీస్‌ను పొడగించాలని, వరంగల్-షిర్డీ మధ్య కొత్త సర్వీస్‌ను ఆరంభించాలన్నారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతి పుణ్యక్షేత్రం వరకు వారానికి ఒక్క రోజే రైల్వే లైన్ ఉందని, దాన్ని వారంలో ఐదు రోజులకు పెంచాలని గతంలో ఎంపీ వినోద్ కుమార్ విన్నవించారని గుర్తు చేశారు. కరీంనగర్-తిరుపతి సర్వీస్‌ను జగిత్యాల వరకు పొడిగిస్తే జగిత్యాలతోపాటు నిర్మల్, ఆసిఫాబాద్ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. విజయవాడ, కాజీపేట కూడళ్లతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ముంబాయి నుంచి నిజామాబాద్ వరకు లోకమాన్య సర్వీస్ నడుస్తోందని, దాన్ని కరీంనగర్ వరకు పొడగించాలని కోరారు. ముంబాయి-నిజామాబాద్-మెట్‌పల్లి-కోరుట్ల-జగిత్యాల-కరీంనగర్ వరకు పొడగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. మొదటి నుంచి జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు ముంబాయితో



రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కవిత

మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. జగిత్యాలను ఇతర జిల్లాలతో అనుసంధానం చేస్తే 9 పుణ్యక్షేత్రాలకు ఇక్కడి ప్రజలు రైలు మార్గం ద్వారా వెళ్లే వెసులుబాటు ఉంటుందన్నారు. జగిత్యాల రైల్వే స్టేషన్‌లో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డుకు రైల్వే గేట్లు అడ్డంగా ఉన్నాయని, గత పాలకుల తప్పిదం వల్ల ఇది జరిగిందని చెప్పారు. ఆ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి నిర్మించి రోడ్డును ఉపయోగంలోకి తేవాలని కోరారు. జగిత్యాల నుంచి మేడిపల్లి, ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక రైల్వే స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

పోలీసుల వేధింపులు భరించలేకే ఆత్మహత్యాయత్నం

● సివిల్ మ్యాటర్‌లో పోలీసుల అత్యుత్సాహం ● పౌర హక్కుల సంఘం నాయకుల వెల్లడి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: పోలీసుల వేధింపులు భరించలేకనే జగిత్యాలలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన భైరి రాజేశ్వరి అనే వితంతువు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నిజ నిర్ధారణలో వెల్లడయిందని పౌర హక్కుల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి చుక్క గంగారెడ్డి, కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలయ్య మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గూర్చి మొదట ఎస్పీ అనంతశర్మకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిందన్నారు. నిందితులతో చేతులు కలిపిన పోలీసులు రెండు రోజుల తర్వాత భైరి రాజేశ్వరి, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులపై తప్పుడు కేసు పెట్టి వేధించారని ఆరోపించారు. తాము చెప్పినట్లు విని ఆస్తిని వదులుకోకుంటే పీడీయాక్ట్ నమోదు చేస్తామని జగిత్యాల పోలీసులు, బాధితులను వేధించినట్లు తమ నిజ నిర్ధారణలో తేలినట్లు వివరించారు. భైరి రాజేశ్వరి భర్త చనిపోక ముందు ఇంటిని తాకట్టుపెట్టి అప్పు తీసున్నారు. ఆ అప్పు కింద ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్న నిందితులకు పోలీసులు సహకరిస్తూ సివిల్ మ్యాటర్లలో అత్యుత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. బాధితులను హింసించిన పోలీసులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నాగుల మల్లయ్య జాతీయ స్మారక పురస్కారాల ఎంపిక

- వివరాలు వెల్లడించిన పురస్కారాల కమిటీ కన్వీనర్లు సలీం, సంతోష్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం నాగుల మల్లయ్య స్మారక పురస్కారాలను అందజేస్తున్నామని.. ఈసారి పలువురిని ఎంపిక చేసినట్లు పురస్కార కమిటీ కన్వీనర్లు ఎండీ సలీం, నాగుల సంతోష్‌లు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 4న ప్రతి సంవత్సరం నాగుల మల్లయ్య వర్ధంతి సందర్భంగా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. 30 సంవత్సరాలుగా అనేకమంది కళాకారులకు పురస్కారాలను అందించామని... ఈ ఏడాది ఒగ్గు కళాకారుడు తీగల రాజేశం, గాయకుడు విశ్వరాజు మహేష్, చిత్ర కళాకారుడు సత్యంలను ఎంపిక చేశామని తెలిపారు. ఈనెల 4న సిరిసిల్ల సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో అవార్డుల ప్రదానోత్సవంతో పాటు పేద కుటుంబాలకు వస్త్ర దానం చేయనున్నట్లు తెలిపారు.

బీజేపీ నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్

చందుర్తి: నేరెళ్ల బాధితులను పరామర్శించి మాట్లాడిన బీజేపీ నాయకులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చందుర్తి మండల కేంద్రంలో ఆది శ్రీనివాస్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక మాఫియాపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా అమాయక ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. నేరెళ్ల బాధితులకు చికిత్స చేయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బాధితులకు వెంటనే ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. అమాయకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు మార్త సత్తయ్య, దారం నర్సయ్య, రాజూరి రవీందర్, పులి సత్తయ్య, మర్రి మల్లేశం ఉన్నారు.



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

గ్యాస్ బండ.. భారమే

- సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం నిర్ణయం
- ప్రతినెలా జిల్లా లబ్ధిదారులకు రూ.56.71 లక్షల సబ్సిడీ నష్టం
- ఏడాదికి దాదాపు రూ.6.80 కోట్ల భారం



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కేంద్రప్రభుత్వం పేదలకు అందించే సబ్సిడీల నుంచి తప్పుకుంటోంది. వంట గ్యాస్‌పై సబ్సిడీని కేంద్రం ఎత్తివేయాలని నిర్ణయించడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. నగదు బదిలీతో గ్యాస్‌సిలెండర్ల డబ్బులు ఖాతాల్లో ఎప్పుడు జమవుతాన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పుఉడు సబ్సిడీని ఎత్తివేస్తుండడంతో పాటు సిలెండర్‌పై ప్రతినెలా రూ.4 పెంచాలని కేంద్రం చమురు సంస్థలను ఆదేశించింది. గతంలోనే కేంద్రం చమురుసంస్థలకు 14.2 కిలోల గ్యాస్ సిలెండర్‌పై వ్యాట్ మినహాయించి రెండు రూపాయాలు పెంచాలని ఆదేశాలు ఇచ్చింది. ఇప్పుడు దానిని రెట్టింపు చేస్తూ 4 రూపాయలకు పెంచింది. ఇప్పటికే గ్యాస్ డీలర్లు డోర్ డెలవరీల పేరుతో రూ.25 నుంచి 40 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులే డీలర్లకు ఏడాదికి దాదాపు లక్షల్లోనే ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి. ఇప్పుడు అదనపు భారం పడుతుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 11 గ్యాస్ సిలెండర్ల డిస్ట్రిబ్యూటర్ ఏజెన్సీలు ఉండగా 13 మండలాలకు గ్యాస్ సిలెండర్లను సరఫరా చేస్తున్నారు. ప్రతినెల సిలెండర్ ధరలు మారుతుండడంతో లబ్ధిదారులు అయోమయంలో పడుతున్నారు. ఇప్పుడు సబ్సిడీ ఎత్తివేయడంతో ఎంతవరకు ధర వస్తుందో తెలియని పరిస్థితి ఉంది.

ప్రతినెలా 37,810 సిలెండర్ల పంపిణీ

జిల్లాలో 11 గ్యాస్ ఎజెన్సీలు ఉండగా లక్ష 18 వేల 740 గ్యాస్ కనెక్షన్లు కలిగిన వారు ఉన్నారు. ఇందులో సింగిల్ సిలెండర్ కలిగినవారు 55845, డబుల్ సిలెండర్ కలిగిన వారు 25425, ఉండగా దీపం కనెక్షన్లు 22188, కమర్షియల్ కనెక్షన్లు 15282 ఉన్నాయి. ప్రతి నెలా వీరు 37810 సిలెండర్లను వినియోగించుకుంటున్నారు.

సబ్సిడీ ఎత్తివేతతో లబ్దిదారులకు ఏడాదికి రూ 6.80 కోట్ల భారం

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత, నాలుగు రూపాయల పెంపు వల్ల లబ్ధిదారులు భారీగానే భారం మోయాల్సి వస్తుంది.

ప్రస్థుతం ప్రతి నెలా సిలెండర్ల ధర మారుతూ వస్తోంది. 14.2 కిలోల సిలెండర్లు గత నెలలో రూ.580 ధర రాగా, రూ 93.75 సబ్సిడీ వచ్చింది. ఈ నెలలో రూ 625.50 సిలెండర్ ధర ఉండగా రూ130 సబ్సిడీ వచ్చింది. ప్రతి నెలా సిలెండర్ ధరకు అనుగుణంగా ప్రస్తుతం రూ.150 నుంచి రూ.180 వరకు సబ్సిడీని లబ్ధిదారులు పొందుతున్నారు. రూ.150 సబ్సిడీ పొందిన జిల్లాలో ప్రతినెల సరాసరి 37810 వినియోగం అవుతున్నాయి. ఈ లెక్కప్రకారం సంవత్సరానికి రూ.6.80 కోట్ల వరకు సబ్సిడీని కోల్పోయి భారాన్ని మోయాల్సి వస్తోంది. రూ.4 పెంచడం వల్ల ఏడాదికి కోటి 51లక్షల వరకు భారం పడుతోంది. సిలెండర్ భారంతో బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

సబ్సిడీ ఎత్తివేయవద్దు..

- వాసం వెంకటలక్ష్మీ, గృహిణి



సిలెండర్ ధర ఇప్పటికే ఎక్కువగా ఉంది. సబ్సిడీ ఎత్తివేయడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుంది. డోర్ డెలివరీ చార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. గ్యాస్ లేకుంటే ఇప్పుడు ఇల్లు గడవని పరిస్థితి ఉంది. సబ్సిడీ ఎత్తివేస్తే ఆదనపు భారం మోయక తప్పదు.

సబ్సిడీ భారం వేయవద్దు

- నందాల కమల, బీడీ కార్మికురాలు



సబ్సిడీ భారం వేయవద్దు. సబ్సిడీ ఎత్తివేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వం దీపం పథకం పేరుతో కనెక్షన్లు ఇస్తూ సిలెండర్లు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా చేయవద్దు. సిలెండర్లు కొనుగోలు చేయలేక, కిరోసిన్ రాక ఇబ్బందులే పడాల్సి వస్తుంది.

నేరెళ్ల ఘటనకు 30 రోజులు..

● ప్రతిపక్షాల అస్త్రంగా బాధితుల బాధలు ● ఎదురుదాడిలో అధికారపక్షం ● 30 రోజులు... ధర్నాలు.. రాస్తారోకోలు... పరామర్శలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నేరెళ్ల ఘటన జరిగి నేటికి సరిగ్గా 30 రోజులు.. జూలై 2న సాయంత్రం తంగళ్లపల్లి మండలం నేరేళ్ల గ్రామ శివారులో హైదరాబాద్‌కు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొనడంతో నేరెళ్లకు చెందిన భూమయ్య మృత్యువాత పడ్డాడు. తరచూ ఇసుక లారీలతో జరుగుతున్న ప్రమాదాలపై నేరేళ్ల, జిల్లెల్ల, రామచంద్రాపూర్ గ్రామస్థులు ఇసుక లారీలను నియంత్రించాలని బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలంటూ ఆందోళనకు దిగారు. భావోద్వేగంతో గ్రామస్థులు ఇసుక లారీలకు నిప్పు పెట్టారు. అడ్డువెళ్లిన పోలీసులను సైతం తరిమారు. 4వ తేదిన ఇసుక లారీలను దగ్ధం చేసిన సంఘటనలో 8 మందిని బాధ్యులుగా గుర్తించి ఆరెస్ట్ చేశారు. వీరిని 8వ తేదిన వేములవాడ కోర్టులో హాజరుపర్చి కరీంనగర్ జైలుకు తరలించారు. జైలర్ ఆరెస్టయిన వారి ఒంటిపై గాయాలు ఉండడంతో తిప్పి పంపించారు. మెడికల్ సర్టిఫికెట్‌తో మళ్లీ రిమాండ్ చేశారు. 10న కుంటుంబ సభ్యులు వారితో ములాఖత్ అయినపుడు పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని బంధువులకు తెలపడంతో ఆందోళనకు దారితీసింది. బీజేపీ బాధితుల పక్షాన మానవ హక్కుల కమిషన్, హైకోర్టులో పిటిషన్ వేయడంతో విచారణకు కూడా స్వీకరించింది. అంతేకాకుండా జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. సిరిసిల్లలో రాస్తారోకో నిర్వహించి ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి ఆయన అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనిపై కేసులు నమోదయ్యాయి. దీనికి తోడు జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యుడు రాములు నేరెళ్లకు వచ్చి విచారణ జరిపారు.

మరోవైపు బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఏసీ, మానవహక్కుల సంఘం, దళిత సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు నేరేళ్ల దారి పట్టాయి. అగ్ర నేతలు సైతం వచ్చి జైళ్లో ఉన్న వారిని, నేరేళ్లలో బాధిత కుటుం బాలను పరామర్శించాయి. ప్రభుత్వ తీరును ప్రతిఘటిం చాయి. దీనిపై హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, మంత్రి కేటీఆర్‌లు బాధితుల పక్షాన స్పందించకపోవడం తీవ్రంగా మారింది. ప్రతిపక్ష పార్టీలకు నేరెళ్ల విమర్శన అస్త్రంగా చోటుచేసుకుంది. జాతీయ స్థాయిలో చర్చగా మారింది. ఇసుక మాఫియాతో సంబంధాలు ఉన్నాయంటూ కేసీఆర్, కేటీఆర్‌లను ప్రధానంగా టార్గెట్ చేస్తూ ఉద్యమంగా మారింది. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నేరెళ్ల ఘటనపై బాధితులను పరామర్శించేందుకు ఆహ్వానించారు. మీరా కుమార్ సోమవారం జైళ్లో ఉన్నవారిని పరామర్శించి సిరిసిల్ల పట్టణంలోకి రాకుండా నేరుగా నేరెళ్ల, జిల్లెల్ల గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాన్ని అందించారు. తాను తెలంగాణ ఇచ్చింది ఇలాంటి పరిస్థితులు చూడడానికా అంటూ కంటతడి పెట్టారు.. బాధితుల పక్షాన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు నారాయణ, జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరామ్, పౌర హక్కుల సంఘం నాయకులు ప్రభాకర్, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షుడు భట్టి విక్రమార్క, టీడీపీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, అధికార ప్రతినిధి బండి సంజయ్‌లు ప్రభుత్వం పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పరామర్శలు చేశారు. ప్రతిపక్షాలకు నేరేళ్ల బాధితుల ఎజెండా ముఖ్యంగా మారిపోయింది. మీరాకుమార్ రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది.

అన్ని పార్టీల పరామర్శలు ముగిసిపోవడంతో ఇప్పుడు మాటల యుద్ధం మొదలైంది. నేరెళ్ల సంఘటన టీఆర్ఎస్ పార్టీతోపాటు, ప్రభుత్వంపై ప్రభావం పడకుండా అధికార పక్షం ఎదురుదాడి మొదలు పెట్టింది. ప్రతిపక్షాల మాటలకు ఘాటుగా సమాధానాలు ఇచ్చే పనిలో పడ్డారు. మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గంలో అన్ని మండలా ల్లో టీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్లతో ప్రతిపక్షాలు చేస్తున్న వాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

కానీ లారీల దగ్ధంలో ఎవరూ బాధ్యులు... బాధిత కుటుంబాల పరిస్థితి ఏమిటనేది మాత్రం ప్రశ్నార్ధకంగానే ఉంది.



బాధితులతో మాట్లాడుతున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు (ఫైల్)

అరెస్టయిన వారికి బెయిల్ మంజూరు

నేరెళ్లలో ఇసుక లారీలను దగ్ధం చేశారని పోలీసులు అరెస్ట్ చేసిన 8 మందికి మంగళవారం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. జూలై 2న తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాల మధ్య ఇసుక లారీ ఢీకొని భూమయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. దీనికి ఆగ్రహించిన గ్రామాల ప్రజలు రాస్తారోకో, ఆందోళనకు దిగారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కొందరు ఇసుక లారీలను దగ్ధం చేశారు. ఆ సంఘటనలో పోలీసులు అ సంఘటనకు కారకులుగా మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హారీష్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, పసుల ఈశ్వర్, చీకోటి శ్రీనివాస్, కె గణేష్, బత్తుల మహేష్‌లను ఆరెస్ట్ చేసి 8న రిమాండ్ చేశారు. అంతకుముందు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం.. భౌతిక దాడి చేయడం వివాదాస్పదంగా మారింది. బాధితులకు ఉమ్మడి జిల్లా కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.10 వేల ధరావత్‌తో పాటు బెయిల్ మంజూరు పొందిన వారు వేములవాడలోనే 30 రోజుల పాటు ఉండాలని, రెండు వారాలకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయాలని షరతులతో బెయిల్ ఇచ్చారు. బుధవారం షరతుల ప్రకారం కోర్టుకు పత్రాలు అందించిన తర్వాత విడుదల అవుతారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది కేకే మహేందర్‌రెడ్డి తెలిపారు.

రాజన్న సిరిసిల్ల ● బుధవారం 2 ఆగస్టు 2017

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్స్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులద్దుదాం



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
లక్ష్మీ కళామందిర్ 70 ఎ/సి - అల్వాల్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,915
Cinetown - మియాపూర్ 11.00,6.15
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemax AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemax SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** ఎ/సి - కరీంనగర్ | SVC **కృష్ణ** కళామందిర్ - జనగాం | SVC **శ్రీతిరుమల** ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING NOW OPEN*



INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ

తారకరామా 70 ఎంఎం - కాచిగూడ

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్

వెంకటాద్రి 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

PRASADS **ప్రసాడ్స్** లార్జ్ స్క్రీన్ - ఎన్.టి.ఆర్ గార్డెన్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinepolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - మాదాపూర్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - పంజాగుట్ట	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX - బంజారాహిల్స్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INOX ఎ/సి - కాచిగూడ	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతిమ - కరీంనగర్
Cinemax ఎ/సి - అమీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinemax ఎ/సి - శామీర్‌పేట్	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	
Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా	INDRA స్వప్న మాల్ - బీదర్
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి		

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

షామా సినిమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా

ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదుర్‌పుర

శ్రీసాయిరాజా 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్

యాదగిరి 70 ఎంఎం ఎ/సి - సంతోష్‌నగర్

సెన్సేషన్ ఇన్‌సోమియా 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక


శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్	అమర్ ఎ/సి - గంగావతి
తిరుమల - నిజామాబాద్	సాయిరాజా - షాద్‌నగర్	దుర్గా కళామందిర్ - జగిత్యాల	మంజునాథ్ - సింధనూర్
మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - తాండూరు	ఎస్ఎన్‌టి - రాయచూర్	జయశ్రీ ఎ/సి - షాపూర్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	వెంకటేశ్వర 70
దేవి కాంప్లెక్స్ - వరంగల్	పరమేశ్వరి- కొత్తగూడెం	మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ	ఎ/సి - బసవకళ్యాణి
నటరాజ్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట్	ముక్తా ఎ2 - గుల్బర్గ	మరియు మీ
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్	శ్రీనివాస ఎ/సి - కోదాడ	అమర్ 70 ఎ/సి - బాల్కి	అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి -అబిడ్స్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్


రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinepolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemax ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
Cinemax ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

రామకృష్ణ 70 - వరంగల్ | **కిన్నెరసాని** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

రంగా 70 ఎంఎం ఎ/సి - వనపర్తి | మరియు మీ అభిమాన థియేటర్లలో

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిరా	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



CINEPRIDE **లక్ష్మీకళా** - మూసాపేట్ 11.30AM

MULTIPLEX BVK L.B.NAGAR **విజయలక్ష్మి** మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS PVR PVR PVR PVR INOX INOX AMEERPET SHAMEERPET Cinepolis Cinepolis Cinepolis TIVOLI Cine Planet ASIAN ASIAN ASIAN ASIAN RADHIKA ASIAN Cinetown ASIAN ASIAN GEETHA ASIAN

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్ | **తిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్

రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి | ??? - వరంగల్

బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట | మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



CINEPRIDE **లక్ష్మీకళా** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

Cine Planet **సినీప్లానెట్** మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో | **N CINEMAS 9121466509**



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

దేశవ్యాప్తంగా ఒకే విధానం

నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పావనాథన్


సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీఎండీ అమలోర్‌పావనాథన్

కరీంనగర్ టౌన్: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానాన్ని అమలు చేసి సహకార వ్యవస్థ బలోపేతానికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డు) పలు చర్యలు తీసుకుంటుందని నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్ పావనాథన్ చెప్పారు. మంగళవారం ఆయన కేడీసీసీబీ చైర్మన్, టీస్కా బ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో కలిసి మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి, అందులో అమ లు చేస్తున్న 28 రకాల సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ జిల్లాలో సహకార బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సహకార సంఘాల కంప్యూటీకరణ ప్రాజెక్టు అమలు తీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా ఉందని అభినందించారు. ఇక్కడ అమలు చేస్తున్న తీరుపై చర్చించి మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాతోపాటు దేశవ్యాప్తంగా సహకార సంఘా లను పటిష్టపరిచేందుకు కృషిచేస్తామని చెప్పారు. 1900 కోట్ల రూపాయలతో దేశంలోని 63 సహకార సంఘాల కంప్యూటరీకరణ, వాటిని సహకార బ్యాంకుల కోర్ బ్యాంకింగ్ సిస్టంతో అనుసంధానం చేసే ప్రక్రియను మూడు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా కృషి చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. .సహకార వ్యవస్థకు నాబార్డు అందిస్తున్న తోడ్పాటును వివరించారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల పరిధిలోని రైతులకు రూపే కిసాన్ క్రెడిట్ కార్డులు తద్వారా నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహిస్తున్నామని చెప్పారు. గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి పైలట్ ప్రాజెక్టును ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఆరు సంఘాలలో (గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి, సుల్తానాబాద్, గంభీరావుపేట, హుస్నాబాద్, రాయకల్)లో చేపట్టినట్లు అది విజయవంతం కావడంతో దానిని తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 904 సంఘాలతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో 798 సంఘాలు గుర్తించగా (9 డీసీసీబీల పరిధిలో), అందులో 525 సంఘాలలో కంప్యూటరీకరణ పని మొదలైనట్లు తెలిపారు.

రూ.1900 కోట్లతో సహకార సంఘాల కంప్యూటరీకరణ

రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కె రవీందర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల కార్యకలాపాల కంప్యూటరీకరణ పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి సంఘాల ద్వారా గ్రామాల్లో, రైతులకు అందుతున్న వివిధ సేవలను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డీఎండీ అమలోర్ పావనాథన్‌ను సాదరంగా ఆహ్వానించి సంఘాల కంప్యూటరీకరణ గురించి సమగ్రంగా వివరించారు. డాక్టర్ సీజీఎం నాబార్డు రాధాకిషన్, రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం జీఎం సత్యప్రసాద్, ఏజీఎం డాక్టర్ రవిబాబు, జీఎం సత్యనారాయణరావు, బ్యాంకు ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు కొండయ్య, చొప్పదండి సహకార సంఘ అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి, సీఈఓలు, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్‌ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్‌ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి
దరఖాస్తు ఫీజు: రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాపికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మాచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 173

పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44

అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్

వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017

వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 58

కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017

చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029

వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.

లా గ్రాడ్యుయేట్స్

ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)

అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.

వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017

ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)

ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)

అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.

వయసు: 19 నుంచి 25 ఏళ్లు

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017

కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142

ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1

అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి

వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు

ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017

చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721

వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in



రాజేశ్వర్‌ను సన్మానిస్తున్న ఆంజనేయ స్వామి దేవస్థానం ఏఈవో

బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ : వేములవాడ బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం నాడు బోనాలు సమర్పించే భక్తులతో సందడిగా మారింది. శ్రావణమాసం సందర్భంగా శ్రీరాజరాజేశ్వరస్వామివారి దర్శించుకున్నారు. బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

● అంజన్న సన్నిధిలో రాజన్న ఈవో

మల్యాల : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో దూస రాజేశ్వర్ మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించగా, ఏఈవో బుద్ధి శ్రీనివాస్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, జమునశ్రీనివాస్, శ్రీనివాస్ చారి, ధర్మేందర్‌లు పాల్గొన్నారు.



బోనాలతో బారులు తీరిన భక్తులు

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ● సిరిసిల్లలో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



సిరిసిల్లలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సిరిసిల్లలో రోడ్డు విస్తరణ పనుల వల్ల ప్రయాణికులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. మంగళవారం రాత్రి సిరిసిల్లలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులన పరిశీలించారు. గాంధీచౌక్, అంబేద్కర్ చౌరస్తాలలో పనుల నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ జంక్షన్‌లో అభివృద్ధి పనుల్లో భాగంగా మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. డ్రైనేజ్ నిర్మాణం తర్వాత పుట్‌పాత్ నిర్మాణం చేపడుతామని ఈఈ వివరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు, గాంధీచౌక్ వద్ద నీళ్లతో నిండిన గుంతలు ప్రయాణం చేస్తున్న వారికి అసౌకర్యంగా ఉండడాన్ని స్వయంగా పరిశీలించి ఇబ్బందులు దూరం చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కచ్చ మురికి కాలువల నిర్మాణ పనులను చేపట్టి ఇబ్బందులు తొలగించాలని తెలిపారు. కలెక్టర్ వెంట కమిషనర్ రామాంజులరెడ్డి, డీఈ కిషన్‌రావు, టౌన్ ప్లానింగ్ అధికారి అన్వర్‌లు ఉన్నారు.

● హరితహారంలో చిప్పలపల్లి భేష్...

ముస్తాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేయాలని రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశాన వాటికకు కలెక్టర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హరితహారం కార్యక్రమం ఈ గ్రామంలో చాలా బాగుందని కితాబునిచ్చారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మిగతా గ్రామాల ప్రజలు కూడా హరితహారం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేస్తే రాబోవు తరానికి ఎంతో మేలు చేసిన వారవుతారని పేర్కొన్నారు. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. గ్రామంలో తడిపొడి చెత్త బుట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్‌పాషా, ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య, సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు లేక నిలిచిన మహిళా సంఘం భవనం

సిరిసిల్ల రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని స్వశక్తి మహిళా సంఘాల సమావేశాల కోసం నిర్మించ తలపెట్టిన మహిళ సంఘం కమ్యూనిటీ భవనాలు నిధులు లేక అర్థాంతరంగా నిలిచిపోవడంతో సమావేశాల కోసం మహిళలు అవస్థలు పడుతున్నారు. సిరిసిల్ల మండలంలోని పెద్దబోనాల, రగుడు గ్రామాల్లో నిర్మించిన మహిళా సంఘాల కమ్యూనిటీ భవనాలు నిధులు లేక అసంపూర్తిగానే మిగిలిపోయాయి. పెద్దబోనాల గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య సమావేశాల కోసం కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేసి రూ. 5 లక్షలు విడుదల చేసింది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాడు. రూ. 5 లక్షలతో భవనం చెత్తు వరకు నిర్మించి నిధులు లేక వదిలేయడంతో అసంపూర్తిగానే మిగిలిపోయింది. అలాగే రగుడు గ్రామ శివారులో మహిళా సంఘాల భవన నిర్మాణానికి రూ 10 లక్షల మంజూరు అయ్యాయి. ఆ నిధులతో భవనం చెత్తు వరకే నిర్మాణం కావడంతో ఈ రెండు గ్రామాల్లో మహిళా సంఘ భవనాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. నిధులు మంజూరు చేసి భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మహిళ సంఘాలు కోరుతున్నారు.



పెద్దబోనాలలో నిలిచిపోయిన సంఘ భవనం

సమావేశాల నిర్వహణ కోసం ఇబ్బందులు...

- కంచర్ల కవిత, సర్పంచ్, పెద్దబోనాల



గ్రామంలోని స్వశక్తి మహిళ సంఘాల కోసం నిర్మించిన భవనం నిధులు లేక అసంపూర్తిగానే మిగిలిపోయింది. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు మహిళ సంఘాల సభ్యులు అవస్థలు పడుతూ గ్రామ పంచాయతీలలోనే ఏర్పాటు చేసుకుంటున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులను మంజూరు చేసి భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించాలని మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం ఇచ్చాం.

అదనపు నిధుల కోసం వినతి

- ఎం సుధారాణి, ఐకేపీ ప్రాజెక్టు మేనేజర్



సిరిసిల్ల మండలంలో అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘాల భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని నివేదికలు తయారు చేశాం. ప్రభుత్వంతో పాటు మంత్రి కేటీఆర్‌కు ఇది వరకే అందించాం. అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేస్తాం.

● జనావాసాల్లోకి జింక పిల్ల



గ్రామస్థులు పట్టుకున్న జింక పిల్ల

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలోని కాలనీ శివారు ప్రాంతం నుంచి మంగళవారం జింక పిల్ల జనావాసాల్లోకి వచ్చింది. గమనించిన పలువురు స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సెక్షన్ అధికారి సయ్యద్ సాజిద్, బీట్ అధికారి అఫ్జల్ హుస్సేన్ జింక పిల్లను అటవీ ప్రాంతంలో వదిలివేశారు.

ఎల్లంపల్లి ఉప కాలువ నిర్మించాలి

● కరీంనగర్-జగిత్యాల రహదారిపై రైతుల రాస్తారోకో

మల్యాల: ఎల్లంపల్లి ఉప కాలువల నిర్మాణం చేపట్టాలని, ఆ నీటితో చెరువులను నింపాలని మండల రైతులు మంగళవారం కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేశారు. ఎల్లంపల్లి నీళ్లు నారాయణపూర్ వరకు వస్తున్నాయన్నారు. నారాయణపూర్ చెరువు నుంచి మల్యాల మండలం నుంచి వెళ్లే ఉప కాలువ నిర్మాణం బల్వంతాపూర్ శివారు వరకు పూర్తయిందని, మిగతా కాలువ పనులు చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాలువ పూర్తయితే ఈ ప్రాంతంలో ఐదుకు పైగా చెరువులు పూర్తిగా నింపుకోవచ్చని, తద్వారా భూగర్భ జలాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఉప కాలువను వెంటనే పూర్తి చేయాలని, లేని పక్షంలో మరిన్ని ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల భూమారెడ్డి, పోతరాజు గంగాధర్, గడ్డం సజన్ కుమార్, సంగ లచ్చన్న, బీరయ్య, బట్టు లక్ష్మణ్, రవి, బక్కయ్య, యాగండ్ల మల్లయ్య పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న రైతులు